## ఘనంగా ప్రపంచ కార్మి కుల దినోత్సవం

▪ ద్విచక్రా వాహనలతో భారీ ర్యాలీ



**శెనార్తి మీడియా, మంగపేట**

మంగపేట మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్య క్షులు పిండిగా నాగరాజు ఉపాధ్య క్షులు శ్రీను ప్రధాన కార్యదర్శి హుస్సేన్ అధ్యక్షతన ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడిమి గూడెం దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుండి దగ్గర నుంచి రమణక్కపేట ఊరు చివరి వరకు భారీ ద్వి చక్ర వాహనల ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ దగ్గర నినా దాలు చే సి జెండాను ఎగుర వేశారు .ఈ కార్యక్ర మంలో సిఐటీయూ నాయకులు రవి కార్మికులు బాలు, రమేష్, కృష్ణ, చెంచయ్య, రవి, సతీష్, వెంకటేష్, సత్యనారాయణ, సర్వేష్, కుమార స్వామి, సంతోష్, పుల్లా రావు, సలీమ్, శ్రీను, నాగ సమ్మయ్య, శివ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కృషితో ఫలితాల్లో ఘన విజయం

▪ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్

**శెనార్తి మీడియా, గంగాధర**



పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక శాతం పాస్ రేట్‌తో కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు పోటీనిచ్చే స్థాయిలో విజయాన్ని నమోదు చేశారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగంపై తీసుకున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా ఈ విజయాన్ని విద్యార్థులు సాధించగలిగారని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విద్యార్థుల విద్యా నాణ్యతను మెరుగుపరిచి మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి ఆధునికీకరణ చర్యలు విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపయన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలల పాస్ శాతం గతేడాది కంటే ఈ సంవత్సరం అధిక శాతం పెరిగింది. కొన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో మొదటి పదిలో నిలిచాయి. పలు పాఠశాలల విద్యార్థులు 550 పైన సాధించి, తమ ప్రతిభను చాటారు. ఇది కేవలం విద్యార్థుల విజయం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి విజయానికైనా నాంది అని అన్నారు. "ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యకు ప్రత్యామ్నాయంగా నిలబడగలుగుతున్నాయి. ఇది ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకమైన ముందడుగు" అని చెప్పారు. విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం వారిని అభినందించింది అని, రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మరింతగా పెంచడానికి చర్యలు కొనసాగుతాయని ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్ తెలిపారు. ఈ ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలకు అధిక సంఖ్యలో అడ్మిషన్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి వెల్లడించాడు.




## ఘనంగా మేడే వేడుకలు

**శెనార్తి మీడియా గోదావరి ఖని**

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఆర్జీవన్ సింగరేణి నర్సరీలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికుల ఐక్యతకు ప్రాతినిధ్యం వహించే ఎర్ర జెండాను సీనియర్ కార్మికురాలు నరహరి పద్మ ఎగురవేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శనగల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ మేడే అనేది కార్మికుల రక్తంతో రాసిన పోరాట చరిత్రకు నిదర్శనం. కార్మికుల శ్రమకు విలువ చెల్లించాల్సిన అవసరం సమాజంపై ఉందని అన్నారు. అమెరికాలోని చికాగోలో ప్రారంభమైన ఎనిమిది గంటల పని విధాన ఉద్యమం, నేడు అంతర్జాతీయ స్థాయిలో మేడే రోజుగా విశ్వవ్యాప్తమైందని ఆయన గుర్తు చేశారు. శ్రామికుల సహకారమే దేశ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకునే బాధ్యత అందరిదీ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పద్మ, రాజేశ్వరి, వనమాల, గట్టయ్య, శారద, లక్ష్మి, సుజాత, శ్రీలత, మల్లమ్మ, లతా, రాజనర్సు, సునీత, స్వరూప, శైలజ, కోమల  పాల్గొన్నారు

## బాధ్యతల స్వీకరణ

**శెనార్తి మీడియా, శంకరపట్నం**



శంకరపట్నం మండలం నూతన తాసిల్దారుగా గట్టు రమేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా శంకరపట్నం మండలం తాసిల్దార్ పనిచేస్తున్న బత్తుల భాస్కర్ హుజురాబాద్ ఆర్డిఓ ఆఫీస్ కి బదిలీ కాగా జమ్మికుంట తాసిల్దార్ గా ఉన్న రమేష్ బాబు శంకరపట్నం మండల తాసిల్దార్గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కట్ట పార్థసారథి, రెవిన్యూ  ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,ప్రత్యూష, సీనియర్ అసిస్టెంట్ రహీమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలి

▪ కోరుకంటి చందర్

**శెనార్తి మీడియా, రామగుండం**



కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలను వంచాలని, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమష్టిగా పోరాటానికి దిగాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా స్థానిక 2 ఇంక్లైన్ గనిపై ఎర్ర జెండాను ఎగురవేసిన ఆయన్, కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇది కార్మికులు ఒక్కటై పోరాడాల్సిన సమయం. పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప! అంటూ ఆయన నినదించారు. చికాగో వీరుల స్ఫూర్తిని పునఃస్మరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. సింగరేణిలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన జీవోలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై 20వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం కట్టుబడి ఉందని సింగరేణి కార్మికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన వసతులతో గౌరవం కల్పించామని ఆయన గుర్తు చేశారు. టీఎస్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా, ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి అండగా నిలిచాం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టి.బి.జి.కె.ఎస్, బీఆర్ఎస్ నాయకులు వడ్డెపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, రామరాజు, కొడి రామకృష్ణ, తొగరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ

▪ సమస్యల పరి ష్కా రమే ధ్యేయంగా గ్రా మ సభల ఏర్పాటు

**శెనార్తి మీడియా, ఏటూరునాగారం**




ఏటూరునాగారం మండలంలోనీ రామ న్న గూడెం గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వ హించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీ ఎస్ ఏటూరు నాగా రం ఏఎస్పీ శివం ఉ పాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ శాఖ వారీ ఆధ్వర్యంలో నూతన అధ్యాయా నికి శ్రీకారం చుట్టారు ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం ప్రతిరోజు గ్రా మాల వారీగా గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు నే రుగా తెలుసుకొని ప్రజా సమస్యల పరి ష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ సేవల ను అందిస్తూ కృషి చేయడం జరుగు తుంది రామన్న గూడెం గ్రామంలో సైడు కాలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటు న్నారని తమ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి తో మాట్లాడి దగ్గ రుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించి స మస్య పరిష్కారం చేయడం గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి జరిగి నీరు వృధాగా పోతుంది పక్కన సైడ్ కాల్వలు ఉండడంతో త్రాగు నీరు కలుషితం అవు తుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుం డా మరమ్మత్తు ప నులు చేపట్టి చర్యలు చేపట్టడం జరుగు తుందని గ్రామంలో సత్వర సేవలు అం దించడంలో ప్రతి ఒక్కరూ ముందుం డాలని అన్నారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న పోలీస్ శాఖ సేవలు అభి నందనీయమని ప్రజ లు పోలీసుల సేవ లను కొనియాడుతు న్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కేపీఎల్ -7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

వేసవి సెలవులను పురస్కరించుకుని శంకరపట్నం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ కేశవపట్నం హైస్కూల్ మైదానం లో గురువారం ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కేపీఎల్ 7 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ క్రీడాకారుడు ఏనుగుల అనిల్  అందరికీ పరిచయం చేశారు. అనంతరం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ టాస్ వేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్ బొంగొని మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక దృఢత్వానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మోయిన్, నాయకులు గోడిషాల ప్రవీణ్ గౌడ్, బొంగోని చందు, మధుకర్ మరియు సాయి యూత్ సభ్యులు, క్రీడాకారులు  పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కా ర్మిక హక్కులను కాపాడుకుందాం

▪ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి




**శెనార్తి మీడియా, మంగపేట**

పని గంటలు తగ్గింపు కోసం చికాగో నగ రంలో చిందిన నె త్తుటి సాక్షిగా ఆవి ర్భవించిన మేడే ఉ త్సవాలను స్ఫూర్తిగా తీసుకొని దేశంలో  కార్మికుల హక్కులను కాలరాస్తూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేసేంతవ రకు పోరాటాలు ని ర్వహించాలని 139 వ మే డే ను పుర స్కరించుకొని సిపి ఎం సిఐటియు ఆధ్వ ర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుంచి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వ హించారు.ఈ సంద ర్భంగా నిర్వహించిన సభకు సిపిఎం మం గపేట మండల సీని యర్ నాయకులు పి ఎల్పి ముత్యాలు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్య లు తుమ్మల వెంకట రెడ్డి ఇతర నాయ కులు మాట్లాడుతూ కార్మికులు కష్టజీవు లు తమ శ్రమకు తగ్గ  ఫలితం రావాలని పని గంటలు తగ్గిం చాలని 139 సంవత్స రాల క్రితం చికాగో నగరంలో చేసిన పో రాటాల ఫలితంగా రక్తం చిందించగా వేలాది మంది అమ రులైన క్రమంలో ఎర్రజెండా ఆవిర్భవిం చి మేడే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి అన్నారు.కార్మికులు కర్షకులు హమాలీలు తమ శ్రమ ద్వారా సంపద సృష్టిస్తున్నా రని ఆ సంపదలో వారికి వాటా దక్క డం లేదని అన్నారు. అణగారిన వర్గాలు కార్మిక వర్గం తమ శ్రమ ద్వారా సంపద ఉత్పత్తి చేసి సమా జం యొక్క అవస రాలు తీరుస్తున్నారని ప్రజల కడుపు నింప డానికి తమ రక్తాన్ని ధారపోస్తున్నారని అన్నారు.  పేదలు, కార్మికులు తాము సృష్టించిన సంపదపై తమకే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనేది మన నినాదం అని  హ క్కుల కోసం జరిగిన పోరాటం మే డే అన్నారు.ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల సీనియ ర్ నాయకులు దేవయ్య,ఎన్ఎస్ ప్రసాద్,నాయకులు పూనం నాగేష్,కు రుసం చిరంజీవి, ఆశా వర్కర్లు కోడెల శోభ,ప్రభావతి, వసంత,గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎల్పి రవీందర్,బోడ ఆదినారాయణ, లక్ష్మణ్,జనగామ నరేందర్,తాపీ మేస్త్రీల సంఘం రమణయ్య,ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్మి కులు పాల్గొన్నారు.

## శంకరపట్నం లో ఘనంగా మేడే వేడుకలు



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మేడే సందర్భంగా అన్ని గ్రామాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. శంకరపట్నం మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, జిల్లా కార్యదర్శి రేగుల కుమార్,ఉపాధ్యక్షులు కన్నం సదానందం,మేకల పరమేష్, శ్రీనివాస్,గోదారి లక్ష్మణ్,పిట్టల రామస్వామి,రమేష్ బొజ్జ కొమురయ్య, కన్నయ్య బొజ్జ ఐలయ్య,ఆరేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని కలిగిస్తాయి

▪ మాజీ సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి

**శెనార్తి మీడియా ,శంకరపట్నం**



క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం లభిస్తుందని కన్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం శంకరపట్నం మండలం  కన్నాపూర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే కన్నాపూర్ క్రికెట్ టోర్నమెంటును  మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నాపూర్ లో యువత క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. క్రీడలు క్రీడాకారుల్లో స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయన్నారు.  క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడా పోటీలు పాల్గొన్న వారందరూ గెలవడం జరగదన్నారు.కాని ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది కావాలనే దృఢ సంకల్పంతో, క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్క క్రీడాకారుడు ముందుకు పోవాలన్నారు.ఈ టోర్నమెంట్ కు ఎంట్రీ ఫీస్ రూ. 1200, ప్రథమ బహుమతిగా రూ.20,000, ద్వితీయ బహుమతిగా రూ.10,000 కన్నాపూర్ క్రికెట్ టోర్నమెంట్ తరఫున అందించబడును.ఈ కార్యక్రమంలో చింతిరెడ్డి కోమల్ రెడ్డి మేడుదల రాజు,నూనె రవి, నూనె శ్రీనివాస్, అర్థం రాజు, గండికోట రవి, నాయిని మధు, క్రీడాకారులు  పాల్గొన్నారు

## క్యాన్సర్ పేషంట్ కు ఆర్థిక సాయం



**శెనార్తి మీడియా, ఉట్నూర్**

మండలంలోని బిర్సాయిపెట్ గ్రామానికి చెందిన ముడుగు లక్ష్మీ గత కొంత కాలంగా క్యాన్సర్ బారిన పడి బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్  ఆమెను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలో మొదటి విడతలో ఇండ్లు ఇస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే  తనవంతుగా బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

